తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాది మినీ కథల పోటీ లో 300లు గెలుచుకున్న కథ



# సానుభూతి

## న్యాయపతి కమలా రాంజీ

పది లీటర్ల పాలు పట్టే పెద్ద స్టీలు గిన్నె! జిగ్ జిగ్‌మని మెరిసిపోతూ చాలా బాగుంది. ఎక్కడైనా లొత్తలు వున్నాయేమోనని కిందా మీదా తిప్పి చూసేను.

"అమ్మా! మరొక చీర వెయ్యండమ్మా. ఆ గిన్నె యిచ్చేస్తాను" అంది స్టీలు గిన్నెలమ్మే మనిషి.

"ఇప్పటికే మంచి చీరలు అయిదు యిచ్చేసాను. పాంట్లు, షర్టులు, మేక్సీలు యివన్నీ యిచ్చేను. మరి లేవు నా దగ్గర" అన్నాను. "ఎవరి కోసం యివ్వను? అంతమంచి చీరలు యిచ్చేను. అదే యిస్తుంది!" అన్న ధీమాతో. ఇంకా చీరలు వున్నా యివ్వదల్చుకోలేదు. నేనూహించినట్టుగానే అది ఆ బట్టలన్నీ మూట గట్టి బుట్టలో పెట్టింది.

"అమ్మగారూ! ఈసారి యింకా ఎక్కువ చీరలు యివ్వాల. బట్టలు మరెవ్వరికీ యిచ్చేకండి. నాకే యివ్వండి. నేను మళ్లీ వస్తాను" అంది అది.

"అలాగే లేవే" అన్నాను కొత్త గిన్నెను చూసుకుని మురిసిపోతూ. నిజం చెప్పాలంటే ఆ స్టీలు గిన్నె మీద మోజు కొద్దీ రోజూ వాడుతున్న చీరలు కాస్త మంచివి తీసి దానికిచ్చేసాను. ఇంటి నిండా స్టీలు సామాన్లు వున్నా యింకా స్టీలు పిచ్చి పోలేదు నాకు. ఆడవాళ్ళందరికీ అంతేనేమో. అయిదు నిమిషాల కిందటే వచ్చిన విజయ, నా చేతిలో వున్న స్టీలు గిన్నెని, నేను యిచ్చిన చీరల్ని మార్చి మార్చి వింతగా చూస్తోంది.

"గిన్నె చాలా బాగుంది ఆంటీ! దళసరిగా కూడా వుంది" అంది గిన్నెను మెచ్చుకుంటూ. ఆ చీరలు ఎంత మంచివో, ఒక్కొక్క చీర నేను ఎన్నిసార్లు కట్టుకున్నానో వగైరా విషయాలన్నీ పూస గుచ్చినట్టు చెప్తున్న నేను సడన్‌గా విజయ కట్టుకున్న చీరవైపు అనుకోకుండా చూసేను. విజయ చీర బాగా వెలిసిపోయి వుంది. చీరకి కుట్టిన ఫాల్ వూడి పోయింది. కుచ్చెళ్ళ దగ్గర కొంత చిరిగిపోయి వుంది. చక్కని పిల్ల... ఈ చింకి చీర కట్టు కోవడం ... విజయని చూస్తుంటే నాకు జాలి వేసింది. చాలా ఆత్మాభిమానం గల అమ్మాయి. ఎక్కడా బయటపడదు. గొప్ప గుట్టు యింట్లో పస్తు లున్నా పంచ భక్ష్య పరమాన్నాలు తిన్నంత సరదాగా మాట్లాడుతుంది పైకి. తన కష్టాలు తన యిబ్బందులు మూడో కంటి వాళ్ళకి తెలియకుండా జాగ్రత్త పడుతుంది. ఎవర్నీ ఏదీ చేయి చాచి అడగదు. అంత అభిమానవతి! ఆ అమ్మాయి చీర చూస్తే చాలు వాళ్ళ పరిస్థితి అర్థమైపోతుంది ఎవరికైనా. నేను యిందాక స్టీలు గిన్నెల దానికి యిచ్చిన చీరలు విజయ కట్టుకున్న చీర కంటె వెయ్యి రెట్లు బాగున్నాయి. ఆ సంగతి విజయకి తెలుసు. అందుకే అంత మంచి చీరలు నేనిచ్చేస్తుంటే పాపం కళ్ళు విప్పార్చుకుని చూసింది. నా దగ్గర యింకా చాలా చీరలున్నాయి. అన్నీ మంచివే. ఏం చేసుకోను అన్ని చీరలు! ఎక్కడికి కెళ్ళినా ఆయన నా కోసం తనకి నచ్చిన చీరలు కొనితెచ్చి పోస్తుంటారు.

"ఎందుకండి నాకిన్నిచీరలు? సాధారణంగా ఎవరిళ్ళకి అట్టే వెళ్ళను కదా. ఎందుకు తెస్తారు! డబ్బు దండగ" అన్నా వినిపించుకోరు. అదొక సరదా ఆయనకి. ఆయన తెచ్చిన వాట్లో నాకు నచ్చనివి కొన్ని వున్నాయి. అవి ఆయన తృప్తి కోసం నాలుగైదు సార్లు కట్టుకుని వుంచేసాను. విజయని చూస్తుంటే ఒక ఆలోచన వచ్చి లోపలికి వెళ్ళాను. బీరువా తలుపు తీసి నాకు నచ్చని చీరల్లో కొన్ని తీసి యివతల పెట్టి విజయని పిల్చేను.

ఆడవాళ్ళకి చీరలు చూడ్డం అన్నా, నగలు చూడ్డం అన్నా భలే సరదా. విజయ ఆశ్చర్యంగా ఆ చీరలు వైపు చూస్తోంది. నేను విజయ వైపు చూస్తున్నాను. ఆ పిల్ల కళ్ళల్లో ఆశ్చర్యం. పెదవుల విరుపులో నిరాశ నాకు స్పష్టంగా కనబడుతున్నాయి.

"ఈ రెండు చీరలు నువ్వు కట్టుకో విజయా! ఏమీ అనుకోకు నేనిలా అన్నానని. నీకు చీరలున్నాయిలే. కాని ఈ చీరలు నీ వంటికి బాగా నప్పుతాయని!" ఆమె మనసుని కించపర్చకుండా కాపాడాలనే వుద్దేశంతో అన్నాను.

"ఎందుకు ఆంటీ! నాకు బోలెడు చీరలు వున్నాయి. నాన్నగారు ప్రతీ పండక్కి చీరలు తెస్తారు!" అంది మొహమాటంగా. అది ఎంత పచ్చి అబద్ధమో నాకు తెలుసు. కాని ఆ పిల్ల బాధ పడుతుందని వూరుకున్నాను.

"ఫర్వాలేదు. కట్టేసుకో నాకు లెక్కలేనన్ని చీరలు వున్నాయి. నువ్వు కట్టుకుంటే ఈ చీరలకి అందం వస్తుంది" అని బలవంతంగా ఆ అమ్మాయి చేతిలో


పెట్టేను. అంత ఆత్మాభిమానం గల పిల్లకు ఈవిధంగా సహాయపడ్తున్నందుకు నా మనసు అదో విధమైన తృప్తితో నిండిపోయింది. ఆ చీరల మీద మోజు కొద్దో, లేక తన యింటి ఆర్థిక పరిస్థితి గుర్తుకొచ్చో లేక నేనేమను కుంటానవో, మొత్తం మీద మొహమాటపడ్తానే ఆ చీరలు తీసుకుని వెళ్ళిపోయింది.

మర్నాడు మా పొరుగింట్లో అవుతున్న పెళ్ళికి నేను, మా అమ్మాయి దీప వెళ్ళాం. అక్కడ విజయ నేనిచ్చిన చీర కట్టుకుని వుంది. ఆ అమ్మాయి ముఖంలో వింత వెలుగు. "ఆంటీ!" అంటూ సరదాగా నా దగ్గర కొచ్చి కూర్చుంది. చాలా మంది పేరంటాలతో హాలంతా నిండిపోయింది.

మా దీప పదిహేనేళ్ళది. టెన్త్ పరీక్ష రాసింది మొన్ననే. అది విజయ కట్టుకున్న చీర వైపు అదే పనిగా మాడ్డం మొదలెట్టింది.

"దీపా" అరిచేను గట్టిగా. "నోర్మూయ్. నీకెందుకు అనవసరమైన ప్రసంగం" కసిరేను. దాంతో నోర్మూసుకుంది దీప. కాని ... కాని అనుకోని విధంగా సడన్‌గా... విజయ లేచి వెళ్ళిపోయింది. జరగబోయేది వూహించిన నేను ఇంటి కొచ్చిన తర్వాత దీపని పిల్చి గట్టిగా మందలించేను.

"నీకు ఒకరి మీద సానుభూతి కలిగి ఏదైనా వస్తువు యిచ్చేవనుకో. ఆ వస్తువు యిచ్చినట్టుగా నువ్వు మర్చి పోవాలి. మాటిమాటికి పది మందిలో గుర్తు చేస్తూ "ఇది నేను ఇచ్చేను" అని చాటి చెప్పుకుంటే ఇచ్చిన దానికి ఫలితం వుండదు. అవతల వాళ్ళ తక్కువ తనాన్ని ఎత్తి చూపినట్టుగా వుంటుంది. అది గొప్ప, గర్వం అనిపించుకుంటుంది. మనం తెల్సినా తెలియకపోయినా ఎదుటి వాళ్ళ మనసు కష్టపెట్టకూడదు" ఈ మాట అంటే ఎదుటి వాళ్ళు ఏమనుకుంటారు?" అని




"విజయా! ఇది మా మమ్మీ చీర కదూ. నువ్వెందుకు కట్టుకున్నావు? మా మమ్మీ నీకు యిచ్చేసిందా? నువ్వు అడిగేవా?, మమ్మీనే యిచ్చిందా? ఒకసారి కట్టుకుని యిచ్చేస్తావా? ఏకంగా వుంచేసు కుంటావా? ఏయ్ విజయ చెప్పు!" దీప విజయ భుజాలని కుదిపేస్తూ అంత మందిలో గట్టిగా అడుగుతోంది. అందరూ యిటే మాడ్డం మొదలెట్టారు. విజయ ముఖం నెత్తురు లేనట్టుగా తెల్లగా పాలిపోయింది. అసలే పౌరుషం, ఆత్మాభిమానం ఎక్కువ ఆ పిల్లకి! దీపకి ఎక్కడ ఎవరితో ఎలా మాట్లాడాలో బొత్తిగా తెలీదు. దీని మాటలకి పాపం విజయ ఎంత నొచ్చుకుందో! నా గుండెలు దడదడలాడేయి. విజయ మానసిక స్థితి నేనూహించగలను. దీపని ఈడ్చి లెంపకాయ కొట్టాలనిపించింది. కాని అంత మందిలో ఆ పని చెయ్యలేక దీప వైపు కళ్ళురజేసి చూసేను. అయినా మొద్దు పిల్ల అర్థం చేసుకుంటే కదా!

"పోన్లే. మా మమ్మీకి చాలా చీరలున్నాయి. పాపం నీకు చీరలు లేవు కదా. ఇది నువ్వు వుంచేసుకో" ప్రపంచంలో ఎలాంటి యిబ్బందులైనా భరించగలంగాని సానుభూతి భరించలేం!

ఆలోచించి ప్రతీ మాటా మాట్లాడాలి. నీ కంతగా సందేహం వుంటే యింటికి కొచ్చేక నన్ను అడగాల్సింది. అంతేగాని అలా నలుగురిలో ఆ అమ్మాయి పరువు తియ్యడానికి నీ కెవరిచ్చేరీ అధికారం! పాపం ఆ పిల్ల ఆత్మాభిమానం దెబ్బతింది!"

"సారీ మమ్మీ. మరెప్పుడూ అలా మాట్లాడను" అంది దీప. తల వంచుకుని నేను భయపడినట్టుగానే ఆ మర్నాడు పొద్దున్న విజయ నేనిచ్చిన రెండు చీరలు కాగితంలో చుట్టి తిరిగి యిచ్చేస్తూ అంది.


"మా నాన్నగారు కోప్పడ్డారు ఆంటీ. నీకు బోలెడు చీరలు వున్నాయి కదా. ఎందుకు యితరుల చీరలు కట్టుకోవడం అని అన్నారు!" ఆ పిల్ల కళ్ళు ఎర్రబారి వున్నాయి.

"విజయా... "నేనేదో చెప్పబోయేంతలో ఆ పిల్ల పరుగెత్తినంత వేగంగా వెళ్ళిపోయింది.

ఎందుకో తెలీదు గుండెను పిండేస్తున్నంత బాధ. ఏడుపు వచ్చేసింది.

"ఈ దీప లాంటి వాళ్ళు ఎదుటి వాళ్ళ మనస్సు కష్టపెట్టకుండా మాట్లాడ్డం ఎప్పుడు నేర్చుకుంటారు?" అనుకున్నాను బాధగా.

# బి.ఎన్.భాషితాలు




ఎండకు కండువా కప్పుకో
వర్షం వస్తే ఛత్రం విప్పుకో
దుష్టుడు కనిపిస్తే ప్రక్కకు తప్పుకో
చివరకు నీ గమ్యం చేరుకో—

## వృత్తి

చేయగలిగిన వృత్తి చేపట్టు
ఆ వృత్తి ఏదైనా ఫర్వాలేదు
చేసే పనిలో సామర్థ్యం చూపించి
నీ వృత్తికి మెప్పు తెచ్చుకో—



## చెత్తవాగుడు

నోటిని అదుపులో పెట్టినవాడు
హృదయాన్ని తెరచి పెట్టినవాడు
చెత్తవాగుడుకు దూరమవుతాడు
సహృదయులకు దగ్గరవుతాడు



వాస్తుశిల్పి: బి.ఎన్.రెడ్డి